మూడు రకాల సంవత్సరాలు జరుపుకునే నియమ నిబంధనలు:

1. చాంద్రసౌర మానం(luni solar year)

*చైత్ర శుద్ధ పాడ్యమితో సంవత్సరం ప్రారంభమవుతుంది. దీన్నే ఉగాది లేదా యుగాది లేదా సంవత్సరాది అని పిలుస్తారు.

*నెల శుద్ధ పాడ్యమితో మొదలవుతుంది. అమావాస్య అంతముతో ముగుస్తుంది.

*సూర్యుడు ఏ రాశిలో ఉండగా శుద్ధ పాడ్యమి తిథి ప్రారంభమవుతుందో ఆ రాశి పేరు మీదుగా చాంద్రమాసములు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. మీనం--చైత్ర

2. మేషం--వైశాఖ

3. వృషభం--జ్యేష్ఠ

4. మిధునం--ఆషాడ

5. కర్కాటకం--శ్రావణ

6. సింహం--భాద్రపద

7. కన్యా--ఆశ్వీయుజ

8. తులా--కార్తీక

9. వృశ్చికం--మార్గశిర

10. ధనుస్సు--పుష్య

11. మకరం--మాఘ

12. కుంభం--ఫాల్గుణ

*సూర్యుడు ఒక రాశిలో ఉండగా రెండు శుద్ధ పాడ్యమి తిధులు ప్రారంభమైనచో మొదటి దానిని అధికమాసమని రెండో దాన్ని నిజమాసం అని అంటారు.

*అధికమాసములో పండుగలు నిషేధం.

*సూర్యుడు ఒక రాశిలో ఉండగా శుద్ధ పాడ్యమి తిది ప్రారంభం అవ్వనచో దాన్ని క్షయమాసం అంటారు.

*సూర్యోదయానికి ఏ తిది ఉంటుందో ఆ తిదిని సౌలభ్యం కోసం తేదీగా మలుచుకోవాలి.

*పండుగ లేదా ఏదైనా కార్యం తిదికి అనుగుణంగా జరుపుకోవాలి.

*క్షయ లేదా వృద్ధి తిది జరిగినచో ముందు రోజునే పండుగగా జరుపుకోవాలి.

2. నిరయన సౌర మానం(sidereal solar year)

*సూర్యుడు మేషరాశిలోకి (sun sidereal longitude:0.000)ప్రవేశించగానే సంవత్సరం ప్రారంభమవుతుంది.

*రాశి సంక్రమణం సూర్యాస్తమయానికి ముందు జరిగితే ఆ రోజునే సంక్రాంతిగా జరుపుకోవాలి. సూర్యాస్తమయానికి తరువాత జరిగితే మరుసటి రోజున సంక్రాంతి జరుపుకోవాలి.

*మకర సంక్రాంతిని(sun sidereal longitude:270.000) పెద్ద పండుగగా జరుపుకోవాలి. అది ఉత్తరాయణం అనుకోవడంలో పెద్ద తప్పు ఏమీ లేదు కానీ అది నిజమైన ఉత్తరాయణం కాదు.

తెలుగోళ్లు(గోదావరి,కృష్ణ మధ్యవాసులు)  కోడిపందాలతో, పేకాటలతో,

గుండు పట్టాలతో, బిర్యానిలతో, మద్యపానంతో,స్నేహితులతో సంబరంగా జరుపుకుంటారు.

3. సాయన సౌర మానం(tropical solar year)

*వసంత్ విషుతో (sun tropical longitude:0.000) సంవత్సరం ప్రారంభమవుతుంది. పగలు రాత్రి సమయాలు దాదాపు సమానంగా ఉండే రోజు.

*వేసవి అయనాంతంతో(sun tropical longitude:90.000) దక్షిణాయనం ప్రారంభం అవుతుంది. భారతీయులకు పగటి సమయం ఎక్కువగాను రాత్రి సమయం తక్కువగాను ఉంటుంది.

*శరద్ విషుతో (sun tropical longitude:180.000) మళ్లీ పగలు రాత్రి సమయాలు దాదాపు సమానంగానే ఉంటాయి.

*శీతాకాల అయనాంతంతో(sun tropical longitude:270.000) ఉత్తరాయణం ప్రారంభమవుతుంది. భారతీయులకు పగటి సమయం తక్కువగాను రాత్రి సమయం ఎక్కువగాను ఉంటుంది.

*చక్కని క్రమశిక్షణ, ధర్మాత్ములు, సుగంధ భరితమైన దేహ సౌందర్యం కలిగిన వారు, సురాపానీయులు , అధునాతన సాంకేతికత పరిజ్ఞానం కలిగిన వారు, తలుచుకోగానే గడియ కాలంలో (24 నిమిషాలు) తమ రథాలతో భూమ్మీదకి రాగలిగిన వారు అయిన దేవతలకు (గ్రహాంతరవాసులకు) ఉత్తరాయణం పగటి సమయం అవుతుంది. అలాగే దక్షిణాయనం వారికి రాత్రి సమయం అవుతుంది. ఉత్తరాయణం మరియు దక్షిణాయనం కలిపి వారికి ఒక రోజు అవుతుంది. అటువంటి 360 రోజులు వారికి సంవత్సరం అవుతుంది.

*కలియుగంలో వారు భూమ్మీదకి రారు.